ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : భారతదేశానికి స్వతంత్రం వచ్చి నేడు అందరూ స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే దానికి ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగానికి నిదర్శనం అని ఝాన్సీ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పొట్టేటి అశోక్ అన్నారు. మండలంలోని ఉప్పుగుండూరు గ్రామం లోని ఝాన్సీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ లో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థిని విద్యార్థులకు అమరవీరుల ప్రాణ త్యాగాలను గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గండు హరిబాబు, శివ, వీరాంజనేయులు, హెప్సిబా, రోజా, ఆమని, కాలేజీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : అజ్ఞానం అంధకారం నుంచి సంకుచిత భావాల నుంచి సామాన్య జనాన్ని బయటకు తేవడానికి అలుపెరగని కృషి చేసిన మహనీయులు ఎందరో అని వారిని ఎల్లప్పుడూ నిరంతరం గుర్తుంచుకోవాలని సర్పంచ్ వరగాని బాల సుందర రావు అన్నారు. మండలంలోని పసుపుగల్లు ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తెలుపుతూ బాల బాలికలు ఉన్నత చదువులు మన దేశ ఉన్నతికి మెట్లు వంటివి అని అన్నారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్రాన్న సాధించారని తెలిపారు.

బొట్లపాలెంలో మహిళపై హత్యాయత్నం

వివరాలను వెల్లడించిన డీఎస్పీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలోని బోట్లపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మౌనిక అనే దళిత మహిళపై ఆ గ్రామానికి చెందిన ఇరువురు హత్యయత్నం చేశారు. దీనికి సంబంధించిన వివరాలును డిఎస్పి అశోక్ వర్ధన్ వివరించారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో మౌనిక, ఆమె తల్లి అనురాధ కుళాయి వద్ద నీరు పట్టుకుంటుండగా ఆగ్రామానికి చెందిన బ్రహ్మ రెడ్డి అతని భార్య పుల్లమ్మ వచ్చి ఆమె ముఖంపై కారం చల్లి కత్తులతో దాడి చేశారు. మౌనిక తల్లి తప్పించుకొని పారి పోయింది. మౌనికను కత్తితో పొడవ పోగా చెయ్యి అడ్డం పెట్టడంతో చేతి మధ్యలో గాయం అయ్యింది. ఆమెను లాక్కెళ్లి తాళ్లతో కట్టేసి గొడ్డలితో హత్య చేయటానికి ప్రయత్నం చేశారు. ఆమె తల్లి 100కు ఫోన్ చేయగా పోలీసులు వచ్చి ఆమెను రక్షించి పోలీస్ వాహనంలో తీసుకు వచ్చి దర్శి సిహెచ్‌సిలో చేర్పించారు. గతంలో మౌనిక సోదరుడు సాయిరాం ఆ గ్రామానికి చెందిన బ్రహ్మరెడ్డి కుమార్తె భార్గవి ప్రేమించు కొని, ప్రేమ వివాహం చేసుకొని రక్షణ కోసం మార్చి 2 వతేదీన జిల్లా ఎస్‌పిని కలసి తాము కులాంతర వివాహం చేసుకున్నామని తెలపగా విచారించి న్యాయం చేయ వలసిందిగా దర్శి ఎస్ఐని, ఎస్‌పి ఆదేశించారు. తమ కుమార్తె తక్కువ కులస్తుడుని వివాహం చేసుకున్నదని అక్కసుతోనే దాడి చేసారని డిఎస్‌పి అశోక్ వర్ధన్ తెలిపారు. ఈ కేసులో బ్రహ్మరెడ్డి అతని భార్య పుల్లమ్మను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచినట్లు తెలిపారు. దర్శి సిఐ జె రామకోటయ్య, ఎస్ఐ రామకృష్ణ, పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కొనకన మిట్లలోని ఏపి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గాయం కాశిరెడ్డి ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్‌కేజి మస్తాన్ రహీం సాయి లక్ష్మీల ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ పుస్తకాలు పలకలు అందజేశారు.

ప్రగతి వైపు పయనిద్దాం

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి
- ఆకట్టుకున్న స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలు అందజేత

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని అందరి స్ఫూర్తితో ఐక్యంగా జిల్లాను ప్రగతివైపు పయనింప చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున పేర్కొన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అధికార యంత్రాంగం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున ఆవిష్కరించి పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలోనే స్వాతంత్ర్య సమరయోధులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఇనుమడింపచేసుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు ద్వారా రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా ముందుకెళ్తుందని అన్నారు. ప్రకాశం జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లాను ప్రగతివైపు పయనింపచేయాలని కోరారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో పురోగతిని వివరిస్తూ 2023-24 సంవత్సరానికి గాను రైతు రుణమాఫీ క్రింద వారి ఖాతాలో ఒక్క ప్రకాశం జిల్లాలోనే 1.420 కోట్ల రూపాయలను జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంకా వ్యవసాయ రంగంలో రుణాలతో పాటు ఆధునిక పరికరాలను అందిస్తున్నామని అన్నారు. వైయస్ఆర్ పంటల బీమా పథకం ద్వారా 527 కోట్ల రూపాయలు 9 లక్షల మందికి బీమాను వర్తింపచేయడం జరిగిందని అన్నారు. ఉద్యానవన, బిందు సేద్యం ద్వారా సాగునీటిని తక్కువతో ఎక్కువ వ్యవసాయంలో ముందడుగు వేస్తున్నామని అన్నారు. గృహ నిర్మాణశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా 3993 గృహాలను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు. వైయస్ఆర్ జగనన్న లేఅవుట్‌లు వేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్ల స్థలంతో పాటు గృహం నిర్మించి అంతర్గత మౌలిక సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు సున్నా వడ్డీ ద్వారా రుణాలను అందజేస్తూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వారి కాళ్లపై వారు స్వయం శక్తితో జీవించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జగనన్న విద్యా దీవెన ద్వారా ప్రతి ఒక్క పేద విద్యార్థిని ఉన్నత చదువులు చదివించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అమ్మఒడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇలా ప్రతి శాఖలో జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి తగిన ప్రాధాన్యత ఇస్తూ జిల్లాను అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థినీ, ముఖ్యంగా దేశభక్తి గీతాలకు విద్యార్థులు ఔరా అనిపించే విధంగా ప్రదర్శన చేశారు. తదనంతరం ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శించిన స్టాల్స్‌ను సందర్శిం చారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ శాఖలతో పాటు సమాజంలో వివిధ సేవలందించి గుర్తింపు పొందిన వారికి ప్రశంసాపత్రాలను మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు కలెక్టర్ కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా ఎస్‌పి మలిక గర్గ్ తమ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మరోపక్క ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తమ కార్యాలయంలో జెండాను ఎగురవేసి నగరంలో పలు చోట్ల పర్యటించి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. వీరితో పాటు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఇరువురు కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సీపీఐ, సీపీఎం, తెలుగుదేశం, కాంగ్రెస్ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆయా పార్టీ నేతలు ఆవిష్కరించారు.

ఎందరో మహానుభావుల త్యాగఫలితమే స్వాతంత్రం

రెపరెపలాడిన జాతీయ పతాకం

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర పోరాటం తప్పదని మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళ వారం 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అమరావతి గ్రౌండ్స్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో జాతీయ పతాకా విష్కరణ చేశారు. ఉగ్ర మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న సైకో ప్రభుత్వం పోవాలంటే స్వాతంత్రాన్ని సాధించిన మహానుభావులు స్ఫూర్తితో నేటి పాలకులతో పోరాటం చేయాలన్నారు. చిన్నారులతో కలసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన జాతీయ జెండాను స్థానిక ఎస్ఐ సుబ్బరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ఐ సుబ్బరాజు మాట్లాడుతూ మన కొమరోలు పరిధిలోని ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగఫలం మరెందరో అసువులు బాసిన వారందరి జ్ఞాపకంగా సంతోషంగా పండుగలా ఈ వేడుకలను నిర్వహించుకోవటం మన అదృష్టం అని అన్నారు. అదే విధంగా తహసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జడ్పిటిసి సారె వెంకట నాయుడు, ఎంపీపీ కామూరి అమూల్య, తాసిల్దార్ రమాదేవి ఎంపీటీసీ కామూరి శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి అధికారి నరసయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దొనకొండ: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 వసంతాలు నిండిన సందర్భంగా మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి మంగళవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ యం.సువర్ణ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, ఎంపీడీఓ వసంతరావునాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యం.సైదుబాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఎంపీపీ ఉషామురళీ మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల త్యాగఫలమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య వేడుకలని, కుల, మతాలకు అతీతమైన జాతీయ పండుగని, పేదరికం లేని సమాజ నిర్మాణం జరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ యం.సుధాకర్, ఎంఈఓ ఎస్.సాంబ శివరావు, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్, కార్యదర్శులు, విఆర్‌ఓలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ, కార్యాలయాలలోనూ, గృహాల పైన జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య జెండాను ఎగరవేశారు. ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాలను ఆలాపించారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్ పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, ఎంపీటీసీలు ఆకుపాటి వెంకటేష్, అబ్దుల్, షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖాదర్ బాషా, గట్ల విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో,అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలోని తసిల్దార్ కిరణ్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి జండా ఎగుర వేశారు.అలాగే అన్ని గ్రామాలలో సర్పంచులు, నాయకులు జండా ఎగుర వేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ముందుగా స్వాతంత్ర్యం రావడానికి కారకులైన మహనీయులను కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

వినూత్న రీతిలో విద్యార్థుల ర్యాలీ :

కొత్త అన్నసముద్రం వివేకానంద విద్యాలయ విద్యార్థులు మేడపి బస్టాండ్ వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న నాయకుల వేశ ధారణతో, దేశ భక్తి గీతాలు నృత్యాలు చేస్తూ అలరించారు. అలాగే దేశ సరిహద్దుల్లో సైనికులు ఎలా పహారా కాస్తున్నారు. తెలిసేలా వారి దుస్తులను ధరించి సమాజానికి తెలియపరచారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, నాయకులు ప్రజలు, విద్యార్థులు చిన్నారులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక నగర పంచాయతీ పరిధిలో, మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ సచివాలయాలు, పాఠశాలు,ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో 77వ స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకొని మంగళవారం జాతీయ పథకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడప లక్ష్మి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో, ఏపీవో,మండల, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. గిద్దలూరు సర్కిల్ పోలీస్ స్టేషన్లో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల పోరాట పటిమలు,దేశ స్వతంత్రం కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన పోరాట యోధుల గురించి ఆయన వివరించారు. సబ్ ఇన్స్పెక్టర్ మహేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని ముండ్లపాడు గ్రామపంచాయతీ లోని ఆర్యవైశ్య అసోసియేషన్ ప్రాంగణంలో జాతీయ పథకాన్ని సర్పంచ్ రమణమ్మ, మండల వైస్ ఎంపీపీ బండారు నోవెల్, వైస్ సర్పంచ్ శేషగిరిరావు ఆధ్వర్యంలో జాతి పథకాన్ని ఆవిష్కరించారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల, ప్రభుత్వ ఆఫీసులలో, ప్రైవేట్ కార్యాలయాల్లో, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సచివాలయాల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా జెండాకు వందనం చేశారు.మండల కేంద్రమైన దోర్నాల లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్, వెలుగు కార్యాలయంలో, పంచాయతీ కార్యాలయంలో, సర్పంచ్ చిత్తూరు హారిక జెండాలు ఎగురవేశారు. ఏపిఎం పోలయ్య, మూడు రంగుల జండాలను ఎగురవేశారు.. భ్రమరాంబ డిగ్రీ కళాశాలలో కళాశాల చైర్మన్ బట్టు రమణారెడ్డి, జెండా ను ఎగర వేశారు. బొమ్మలాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు. ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ జెండాల్లను ఎగరవేశారు.

భరతమాత ఔన్నత్యాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-తాళ్లూరు : భరతమాత ఔన్నత్యాన్ని కాపాడడం భారతీయులుగా మనందరి బాధ్యత అని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జాతీయ జెండాను ఎగరవేసి ప్రతిజ్ఞ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలంగా లభించిన స్వాతంత్రాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, గ్రామ సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, తహసీల్దార్ ప్రసాద్, ఎంఈఓ జి సుబ్బయ్య, తాళ్లూరు 2 ఎంపీటీసీ ప్రభుదాసు, ఈఓఆర్డి కేజీఎస్ రాజు, దోసకాయలపాడు ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి, ఏపీఓ, ఈసీ ప్రసాదు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ నాయకులు సాన రమణారెడ్డి మంగళవారం క్యాంపు కార్యాలయం ఆవరణలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత దేశంలో ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేటి భారత స్వాతంత్రమన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని పేద మహిళలకు 1500 మందికి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ రమేష్ బాబు, ధూళిపాళ్ల మల్లికార్జునరావు, గుండ్ల తోటి బ్రహ్మయ్య, నాయబ, మోహన్ రెడ్డి, కొండారెడ్డి, వంశి, శ్రీనివాసన్ రెడ్డి, రోశయ్య, రవి, ప్రసాద్ రావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టంగుటూరు : శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల టంగుటూరు నందు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఐ బెజవాడ శ్రీనివాసరావు పాల్గొని జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బెజవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో బైపీసీ విభాగంలో జిల్లా ప్రథమ స్థానం సాధించిన స్పందన అనే విద్యార్థికి 35 వేల రూపాయలను ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. అదే విధంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐ, స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ప్రసాదరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పటాపంచల కోటేశ్వరమ్మ, ఆయుర్వేద ఆయుష్ హాస్పిటల్ నందు ప్రియాంక జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.నారాయణ రావు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నం వెంకటసుబ్బయ్య, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది మోహన్‌రావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక పంచాయతీ కార్యాలయంలోని ఆవరణలో సర్పంచ్ మద్దిరాల మమత ఆధ్వర్యంలో స్థానికులు మరియు విద్యార్థినీ విద్యార్థులు ఇతర నాయకుల సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు,ఉపసర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు, ఈ.ఓ.ఎన్. జగదీష్ బాబు ఇతర ముఖ్య నాయకులు, చిన్నారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని జడ్పిటిసి గుంటక తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని గుడిపాటిపల్లి సర్పంచ్ దంపతులు కటికల వెంకటరత్నం రింబ్క, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, రాళ్లపల్లి సర్పంచ్ గోన జేమ్స్, ఎంపీటీసీ గిద్దా తిరుపతమ్మ, పంధువ సర్పంచ్ మల్లెల మహేష్, ఆయా పంచాయతీలో పాఠశాల నందు జండా వందనం నిర్వహించారు. వెలిగండ్లలోనీ ఎంపీడీవో కార్యాలయం నందు రామణ మహాలక్ష్మ్మ జండా వందనం చేశారు. జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, రాష్ట్ర కటిక కార్పొరేషన్ చైర్మన్ దాదా లక్ష్మి కుమారి, ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ కుప్పన బోయిన పద్మావతి, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటే శ్వర్లు, మండల సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, బిసి సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, ఎస్‌సి అధ్యక్షులు గోన జేమ్స్, ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, దాదా సోమయ్య, ఎంఈఓ దాసు ప్రసాద్ ఎంఈఓ 2 రామిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పిడతలను సన్మానించిన రిటైర్డ్ ఎంప్లాయిస్

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నేత పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి,రిటైర్డ్ ఈవో దుగ్గ రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రిటైర్డ్ ఎంప్లాయిస్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం వారి కృషితోనే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు.రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ భవన నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి చేసిన కృషి, సహాయ సహకారాలు అందించారని వారి సేవలను గుర్తు చేసుకుంటూ రిటైర్డ్ ఎంప్లాయిస్ అభినందించారు. భవిష్యత్తులో కూడా పిడతల రాంభూపాల్ రెడ్డి,పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి సేవలు తమకు అవసరమని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎందరో గొప్ప వాళ్ళ ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. కార్యక్రమంలో జి.రవీంద్రనాథ్ రెడ్డి,బి.ఆదినారాయణ, ఎం.భాస్కర్ రెడ్డి,వై.వి రంగయ్య,ఎస్.కొండయ్య,రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలకేంద్రమైన పుల్లల చెరువులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కుక్కమూడి.దాసు, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి మందా లాజర్, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో-1 శామ్యూల్ జాన్, బిసి హాస్టల్‌లో వార్డెన్ కాశీనాయక్,కెజిబివి పాఠశాలలో ప్రిన్సిపాల్ లిల్లీప్రకాశవాని, పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీహరి,ఎస్టీ హాస్టల్‌లో వార్డెన్ శ్రీనివాసరావు, జడ్పి హైస్కూలులో హెడ్ మాస్టర్ ఉమామహేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బడిపాటి. ఓబులేష్, పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు, ప్రైవేట్ పాఠశాలల్లో పాఠశాల కరస్పాండెంట్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆనాడు ఎందరో మహానుభావులు ప్రాణాలొడ్డి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని, ఆ మహానుభావులు ప్రతి ఏటా ఈ రోజు స్మరించుకోవడం మన అదృష్టమని పలువురు కొనియాడారు.

విద్యుదాఘాతానికి గురై యువకుడి మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని దూపాడు పంచాయతీలోని దివ్వెపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో గొల్లపల్లి గ్రామానికి చెందిన పుచ్చకాయల రవీంద్ర (19) మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రవీంద్ర అతని స్నేహితులు ఇద్దరు కలసి దివేపల్లి గ్రామంలో ఓ ఇంటి నిర్మాణానికి కరెంట్ పనులు చేయడానికి వెళ్లారు. ఈ క్రమంలో తాము కరెంట్ పనిచేయడానికి ఉపయోగిస్తున్న విద్యుత్ పరికరం పై విద్యుత్ ప్రసరించింది. దానిని తాకిన రవీంద్ర విద్యుత్ గతానికి గురై గాయాల పాలయ్యాడు. విషయం తెలుసు కున్న గ్రామస్తులు బంధువులు అతనిని త్రిపురాంతకం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీనితో వారి కుటుంబ సభ్యులు కనీరు మున్నీరు అయ్యేలా విలపించారు. దీనితో గొల్లపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

దళిత మహిళలపై హత్యాయత్నం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

నల్ల రిబ్బన్లతో దళితసంఘాల నేతల ధర్నా

విశాలాంధ్ర-దర్శి : స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహంవద్ద ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర దళిత సేన, ఏపీ. మాలమహానాడు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, జి.ప్రేమ్ కుమార్, మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చే 76 సంవత్సరాలైన దళిత మహిళలైన కామునూరి. మౌనికపై అదే గ్రామానికి చెందిన గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, పుల్లమ్మ బాధిత మహిళ మౌనిక ఆమె తల్లి జక్కుల అనురాధ ఇంటి వద్ద ఉన్న కొళాయిలు మంచినీరు పట్టుకుంటున్న సుమారు 12 గంటల సమయంలో మహిళపై అర్ధ నగ్నంగా బలవంతంగా లాక్కొని పోయి స్తంభానికి కట్టేసి కళ్ళకు కారం కొట్టి గొడ్డలితో గాయం పరచి కులం పేరుతో దూషించి దాడి చేయడానికి దళిత సంఘాలుతీవ్రంగా ఖండిస్తున్నాం. ఇటువంటి ఘటన ఆగస్టు 15 స్వతంత్రం ముందు రోజు జరగటం బాధాకరమని ఇటువంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముద్దాయిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ యాక్ట్, అత్యాయత్నం, కిడ్నాప్ కేసు నమోదు చేసి ముద్దాలును రిమాండ్ పంపాలని, కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ ఇంటికి పోలీస్ పికెటింగ్ రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వంని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహానాడు దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గట్టుపల్లి ప్రసాదు, ఏపీ మాల మహానాడు దర్శి మండల అధ్యక్షులు ఉలసా రవి, ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గ నాయకులు గర్నెపూడి.యోహాను ఎర్రగుంట్ల ప్రభుదాసు, మక్కెనదీవెన్, మల్లెల జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహక బహుమతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2022-20 23 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం రోజున మంగళవారం ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం ఆ పాఠశాల చైర్మన్ ఎడమకంటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగినది. ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి హాజరైనారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహి ంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

మన్నేపల్లిలో జై జవాన్ -జై కిసాన్

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని మన్నేపల్లి గ్రామంలో గల మన్నేపల్లి సింగిల్ విండో కార్యాలయం నందు మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పిపిఎల్ కంపెనీ ఆధ్వర్యంలో జై జవాన్ జై కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. పిపిఎల్ కంపెనీ మార్కెటింగ్ ఆఫీసర్ పి ప్రభాకర్ గ్రామానికి చెందిన మాజీ సైనికులు నేడు రైతుగా వ్యవసాయం నిర్వహిస్తున్న ఎం.పుల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు మంచాల వలసా రెడ్డి తదితరులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ గతంలో సైన్యంలో పనిచేసే తదుపరి నేడు రైతుగా వ్యవసాయ పనులు నిర్వహిస్తూ జై జవాన్ జై కిసాన్ అనే నినాదానికి తగ్గట్టుగా బ్రతుకుతున్న ఎం పుల్లయ్యను అభినందించారు. వ్యవసాయంలో నూతన సాంకేతికను ఉపయోగించు కొని సరైన ఎరువులు, పురుగు మందులను ఉపయోగించి వ్యవసాయాన్ని లాభసాటిగా ఉంచుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిపిఎల్ కంపెనీ డిబిటిఎస్ వెంకట్రావు, జెకెఎస్ ప్రసాదు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మద్దిశెట్టిని కలిసిన యాడిక

విశాలాంధ్ర-తాళ్లూరు : ఇటీవల నాగంబొట్ల వారి పాలెం సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నికైన యాడిక యల్లమందారెడ్డి మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన దర్శి నందు దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. యాడిక యల్లమందారెడ్డి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణు గోపాల్‌కు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి తనకు పదవి అందించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, దోస కాయలపాడు ఎంపీటీసీ గూడా సరస్వతీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పనితీరుకు నిదర్శనం ఉత్తమ పురస్కారాలు

జిల్లా ఉత్తమ ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా సుల్తానా

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న ముండ్లమూరి మజహార్ సుల్తానా జిల్లా ఉత్తమ ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా ఎంపి కయ్యారు. ఒంగోలులోని జిల్లా పరిషత్ కార్యాల యంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, సీఈఓ జె.జాలిరెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా మజహార్ సుల్తానా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆఫీస్ విధుల్లో తాను చేసిన సేవలను గుర్తించి అవార్డును బహూకరించిన చైర్మన్ వెంకాయమ్మ, అవార్డుకు ఎంపిక చేసిన సీఈఓ జాలిరెడ్డి, ఎంపీడీఓ వసంతరావు నాయక్‌కు సుల్తానా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ పురస్కారం అందుకోవడంతో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, ఎంపీడీఓ వసంతరావునాయక్, జూనియర్ అసిస్టెంట్ రవిచంద్రారెడ్డి, టైపిస్టు రాములు, ఇతర సిబ్బంది హర్షం వ్యక్తంచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నలుగురికి ఉత్తమ సేవా పురస్కారాలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. ప్రతి సంవత్సరం తమ విధుల్లో అత్యధిక ప్రతిభ కనబరిచిన ఉద్యో గులకు ప్రభుత్వం సేవా పురస్కారాలు అందిస్తుంది. అందులో భాగంగా త్రిపు రాంతకం మండలంలో తమ విధుల్లో అత్యధిక ప్రతిభ కనపరచిన తహసీల్దార్ కిరణ్, ఏయస్ దీప్తి ప్రియాంక, త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు, కానిస్టేబుల్ వెంకటరావు జిల్లా ఇంఛార్జి మంత్రి నాగార్జున చేతుల మీదుగా ప్రశంసా పాత్రలు అందుకున్నారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా మోహన్ రావు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాల పంచాయతీ కార్యదర్శి. మోహన్ రావు ఉత్తమ.అవార్డు కు ఎంపికయ్యారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి నాగార్జున, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్య దర్శిగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నందుకు అవార్డును దక్కింది ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల, పంచాయతీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

వైస్ చైర్మన్ పులి శాంతికి ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-కనిగిరి : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో క్లీన్ ఆంధ్ర ప్రదేశ్- జగనన్న స్వచ్ఛ సంకల్పం-క్లీన్ కనిగిరి కార్యక్రమాన్ని మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో కనిగిరి పురపాలక సంఘం తరపున ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ స్టాల్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ మల్లికా గార్గ్, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి తడిచెత్త, పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్త ఎలా వేరు చేయాలని నమూనాల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించడం జరిగింది. కనిగిరి మున్సిపాలిటీలోని ప్రజలకు మెరుగైన పారిశు ద్ధ సేవలు అందిస్తున్నామని పులిశాంతి వివరించారు. ఈ సందర్భంగా కనిగిరి వైస్ చైర్మన్ పులి శాంతికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి మెరుగ నాగార్జున కలెక్టర్ దినేష్ కుమార్ ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిరూప గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ డివిఎస్ నారాయణరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా కోవిలంపాడు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు జరిగిన కార్యక్రమంలో మండలంలోని కోవిలంపాడు గ్రామ పంచాయతీకి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నిక చేశారు. నేను చేసిన సేవలకు గుర్తుగా సర్పంచ్‌గా మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తించి అవార్డ్ వచ్చిన సందర్భంగా మాజీ టీటీడీ చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, గొర్రెపాటి శ్రీనువాసరావు, ఎంపిపి మూడ మంచు వెంకటేశ్వర్లు యాదవ్ అసిస్సులతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి నారాయణ రెడ్డి చేతులమీదుగా అవార్డులను అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బి బుజ్జి, కాశింపీరా, మహబూబ్ బాషా, అహమద్, కురకులా అంకయ్య యాదవ్ పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ బాలయ్య

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్పీ బాలయ్య జిల్లా ఉత్తమ వైద్యాధికారి అవార్డుకు ఎంపికయ్యారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఇన్చార్జి

మంత్రి మేరుగ నాగార్జున జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి ల చేతుల మీదుగా ఉత్తమ వైద్యాధికారి అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కొనకనమిట్ల పీహెచ్సీలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 75 కాన్పులు 90 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడంతోపాటు ఆన్లైన్ వర్క్ పిహెచ్సి పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నం దుకు అవార్డును దక్కింది ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు పృథ్వీరాజ్ నరేంద్ర కొనకరమెట్ల వైద్యాధికారిని సురేఖ హెల్త్ సూపర్వైజర్లు ఆరోగ్య సిబ్బంది తెలిపారు.

ఉత్తమ ఏఈగా కోటేశ్వరరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : సమగ్ర శిక్ష అభియాన్ నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సైట్ ఇంజనీర్ గా ఎంపిక కావడం పట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, మాజీ మంత్రి బాలినేనీ శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. మంగళవారం ఒంగోలులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డిఈఓ వి ఎస్ సుబ్బారావు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపిక

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లుగా పనిచేస్తున్న యు రాజయ్య జి రామయ్య ఉత్తమ సిసి అవార్డులకు ఎంపికయ్యారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో పిడి రవికుమార్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ సిసి అవార్డు ప్రశంస పత్రాలను అందు కున్నారు. ఉత్తం సీసీ అవార్డులు అందుకున్న రామయ్య రాజయ్యలను ఏపిఎం గోపాలకృష్ణ ఎంఎంఎస్ అధ్యక్షురాలు దీనమ్మ సీసీలు ఎఱ్ఱా సురభయ్య వెంకటరెడ్డి అకౌంటెంట్లు నాగమణి గ్రామా ఐక్య సంఘాల మహిళా సభ్యులు వివో ఏలు అభినందనలు తెలిపారు.

ఉత్తమ పంచాయతీ సర్పంచిగా రమణమ్మ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని బచ్చల కూరపాడు గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ సర్పంచ్ అవార్డును సర్పంచ్ మెట్టు రమణమ్మ ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. రమణమ్మ మాట్లాడుతూ బచ్చల కూరపాడు పంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని రానున్న రోజుల్లో పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.

తాళ్లూరు ఎస్సై ప్రేమ్ కుమార్‌కు యాంత్రిక సేవ పతకం

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు ఎస్సై బి ప్రేమ్ కుమార్‌కు ప్రత్యేక యాంత్రిక సేవా పతకం అవార్డు లభించింది. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఒంగోలు పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదుగా ,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ సమక్షంలో యాంత్రిక సేవా పతకం అందుకున్నారు. సంఘవిద్రోహశక్తులను నివారించడంలో భాగంగా గ్రేహౌండ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఎస్సై బి ప్రేమ్ కుమార్ కు ఉత్తమ సేవా పతకం లభించింది. ఇందులో భాగంగా ఆయన ప్రశంసా పత్రాన్ని, అవార్డును స్వీకరించారు. యాంత్రిక సేవా పతకం పొందిన ఎస్సై బి.ప్రేమ్ కుమార్ ను ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి ,మండల ఉపాధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రెడ్డి ,మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి ఆయనను అభినందించారు.

ఉత్తమ ఉద్యోగిగా జానీబాషా

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ జానీబాషా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. జిల్లాపరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతులమీదుగా మంగళవారం ప్రసంసా పత్రాన్ని అందుకున్నారు. ఇన్చార్జ్ ఎంపిడివో మరియదాసు, విద్యుత్ ఎయి కిషోర్‌లు ఉత్తమ సేవాలందించినందుకు ఉత్తమ ఎంపిడివో, ఉత్తమ ఎయిగా అవార్డులు అందుకున్నారు. జిల్లా సీఈవో చేతులమీదుగా ఎంపీడీవో, విద్యుత్ ఏసీఈ చేతుల మీదుగా ఎయిలు అవార్డ్, ప్రసంసాపత్రాలను అందుకున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-దర్శి : ఎంతోమంది త్యాగ ధనుల పోరాటాల వలన మనకు స్వాతంత్ర్యం వచ్చింది అని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ అన్నారు. దర్శి పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయం, మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే జాతీయ జండా ను ఎగురా వేశారు. మున్సిపల్ కార్యాలయం లో చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య జండాను ఆవిష్కరించారు. కోర్టు భవనాల సము దాయంలో సీనియర్ సివిల్ జడ్జి జి. ఎల్. వి ప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జి జి. ఎస్. ఎల్ సరస్వతి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బోటుకు గంగాధర్ జాతీయ జండాను ఎగురా వేశారు. అనంతరం మొక్కలు ను పంపిణీ చేసి నాటి వాటిని సంరక్షించాలని న్యాయమూర్తులు కోరారు. డిఎస్పి కార్యా లయంలో డిఎస్పి అశోక్ వర్ధన్ జండా ఎగురా వేశారు. సర్కిల్ కార్యాలయంలో సిఐ జె రామకోటయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్. ఐ రామకృష్ణ జండా ఎగురా వేశారు.

దర్శి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వారి ఆధ్వర్యంలో :-

దర్శిలోని గవర్నమెంట్ హైస్కూల్ నుంచి 300 అడుగుల జాతీయ జెండా తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హైస్కూల్ నుంచి గడియారం స్తంభం వైపుగా డిఎస్పి ఆఫీస్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో వాసవి క్లబ్ మిత్రులు, దర్శి ఐటిసి స్టాఫ్, లయన్స్ క్లబ్ మిత్రులు, ఆర్ ఎస్ ఎస్ మిత్రులు, గవర్నమెంట్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కోట హనుమంతరావు గారు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

జాతీయ జెండా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండా ర్యాలీలో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. తొలుత డిఎస్పి రామరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కనిగిరి పురవీధుల్లో శ్రీ చైతన్య విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో చేసిన నృత్యాలు అలరించాయి. 300 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆర్ఐ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ హనీష్ భాను, డీన్ వెంకట్రావు, రవి, శ్రీనివాస్ ఇంట్రక్చర్స్ షాహెన, కిషోర్ , పెట్లి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించి జెడ్పీటీసీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సందర్భంగా జండా ఆవిష్కరించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో వైస్సార్ సీపీ నాయకులు యం.శ్రీహరి రెడ్డి, సిద్ధా రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి సిపిఐ కార్యాలయం దర్శి చెంచయ్య భవన్ లో మంగళవారం 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు, గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు పుట్ట సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యా లయంలో తహశీల్దార్ రవీంద్రారెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, యర్రగొండపాలెం సచివాలయం- 1లో సర్పంచ్ మూడావత్ అరుణా బాయి, పంచాయతీ కార్యదర్శి ఈ. రాజశేఖర రెడ్డి, అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్లు, గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు, రెపరెప లాడుతున్న మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ భావాన్ని పెంపొందించు కోవాలని యువతకు, విద్యార్థులకు సూచించారు. ప్రగతి బాటలో ప్రజలంతా పయ నించాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు.

స్వాతంత్ర్య ఫలాలు అందించిన త్యాగధనులను స్మరించుకోవాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఎందరో త్యాగధనుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని అటువంటి త్యాగధనులను భవిష్యత్ తరాలు స్మరించుకోవాలని ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి యదాల అశోక్ బాబు అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉప్పు గుండూరు జడ్పీ పార్క్ ఆవరణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి యదాల అశోక్ బాబు, జడ్పిటిసి సభ్యురాలు యాదాల రత్నభారతి పాల్గొన్నారు. ముందుగా జండా వందనం చేశారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ 77వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతుందని అన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగం ఫలితంగా స్వతంత్రం సిద్ధించిందని వివరించారు.

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు మండలంలో ఉన్న పాఠశాలల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో జ్వాల నరసింహ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండాను ఎగరవేశారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బెల్లం కోటేశ్వరమ్మ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ దేవకుమార్ గ్రామ పంచాయతీ కార్యాల యంలో సర్పంచి కేసపల్లికిష్టయ్య వై ఆర్ జడ్పీ హైస్కూల్లో జడ్పీటీసీ నుసుమ్ వెంకట్ నాగిరెడ్డి జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జెండా ఎగురవేశారు అలాగే మండలంలో ని పడమర నాయుడుపాలెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం అజయ్ కుమార్ వారి జాతీయ జెండాను గ్రామంలో నిర్వహించారు. గంగాధర కొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్ కమిటీ చైర్మన్ రోజా జెండా ఎగురవేశారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినీలకు బహుమతులు అందజేయడం జరిగింది అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంతరావు నాయక్ ఎంఈఓ వస్త్రం నాయక్ ఎంపీటీసీలు కానాల శివారెడ్డి బొల్లం వెంకట నరసయ్య ఆవుల వెంకటలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి బాబురావు విద్యాసంస్థల్లో..

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సిఎస్ పురం కదిరి బాబురావు విద్యాసంస్థలలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను విద్యా సంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బి బుజ్జి, ఉప సర్పంచ్ టి బాబురావు, గొను చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మూరం కాశీరెడ్డి, నున్నా నారాయణ, షేక్ నాయబ్ రసూల్, స్కూల్ చైర్మన్ ఇరగని మాధవరావు, కెవియన్ఎల్ ప్లస్ కళాశాల చైర్మన్ ఇరగని చలపతిరావు షేక్ ఖాసింపీర, షేక్ మహబూబ్ భాష, షేక్ అబ్దుల్, షేక్ సుభాని, ప్రభాకర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయం నందు జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించిన ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర యోధుల పోరాటం వల్ల నేడు అందరం స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరు వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరుతున్నానని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. అనంతరం అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి,డాక్టర్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో జీవీ కృష్ణారావు, సర్పంచ్ ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణం లోని స్థానిక కొనటివీధిలో గల ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సయ్యద్. నిస్సార్, జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందన కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానఉపా ధ్యాయుడు, ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు జాతీయ జెండాకు గౌరవ వందనం చేసారు.ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పుణ్య ఫలితమే మనకు పూర్తి స్వాతంత్రం వచ్చింది. అమర వీరుల గురించి. విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు విద్యా కమిటీ చైర్మన్ సయ్యద్.నిస్సార్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.అలాగే తరగతిలో బాగా చదివిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం స్వీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు, సయ్యద్.ఆదిల్, ఉపాధ్యాయుడు డి.సిద్దిక్,ఉపాధ్యాయురాలు, షేక్.బషీరున్, వైస్ చైర్మన్ ఎం.చాంద్ బాష, పేరెంట్స్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీసీపల్లి : ఎందరో మహనుభావుల త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందని అటువంటి మహనుభావులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని స్థానిక తహసిల్దార్ ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించు కొని మండలంలో వివిధ ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లో కార్యా లయాల్లో, గ్రామ సచివాయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ జఘన్య, వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తర్లుపాడు : భరతమాత కన్న బిడ్డలకు స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహనుభావుల చరిత్రను స్మరించుచు కుంటూ యావత్ భారతదేశం అంతట త్రివర్ణ జాతీయ పతాకం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అతిరథ మహారధులు ఎగురవేస్తారని స్థానిక బస్టాండ్ సెంటర్లో జడ్పిటిసిఎన్నా ఇందిరా ప్రసంగించారు. అందులో భాగంగానే 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను తర్లుపాడు మండలంలో ఘనంగా నిర్వ హించారు. ముఖ్యంగా తహసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, విద్యాశాఖకార్యాలయంలో, వ్యవసా కార్యాల యంలో, వెలుగు కార్యాలయంలో, భారతీయస్టేట్ బ్యాంక్‌లో, ఆంధ్ర గ్రామీణ ప్రగతి బ్యాంక్‌లో, తర్లుపాడు మండల పోలీస్ స్టేషన్లో, మండలంలోని అన్ని సచివాలయాలలో, మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో ఆ పాఠశాల చైర్మన్లు, మండల జడ్పిటిసి, ఎంపీపీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.